మన చౌరాస్తా
25.10.2024 శుక్రవారం



## రష్మిక అడుగులు..

# ఆ వైపేనా..!

**మన చౌరాస్తా, సినిమా :** స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న.. నేషనల్ క్రష్ రష్మిక మందన్న క్రేజ్ గురించి తెలిసిందే. అతి తక్కువ సమయంలోనే ఈ అమ్మడు పాన్ ఇండియా ఇండస్ట్రీని ఏలేస్తుంది. తెలుగుతో పాటు హిందీలోనూ వరుస సినిమాలు చేస్తూ బిజీగా దూసుకుపోతుంది. తెలుగులో అనేక చిత్రాల్లో నటించినప్పటికీ పుష్ప మూవీతో ఈ బ్యూటీ కెరీర్ ఒక్కసారిగా టర్న్ అయ్యింది. సుకుమార్, అల్లు అర్జున్ కాంబోలో వచ్చిన ఈ మూవీ బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. ఇందులో శ్రీవల్లి పాత్రలో అందం, అభినయంతో కట్టిపడేసింది. పుష్ప సినిమాతో పాన్ ఇండియా స్టార్ గా ఎదిగింది. ఈ బ్యూటీకి అటు హిందీ నుంచి ఆఫర్స్ ఎక్కువే వచ్చాయి. ప్రస్తుతం పుష్ప 2, యానిమల్ 2 చిత్రాలతో పాటు మరికొన్ని సినిమాల్లో నటిస్తుంది. అయితే ఇప్పుడు టాలీవుడ్ ప్రేక్షకులకు ఓ కొత్త డౌట్ మొదలైంది. ప్రస్తుతం రష్మిక పుష్ప 2 తర్వాత వరుసగా హిందీ, తమిళ్ సినిమాలను లైనప్ చేసింది. అయితే ఇక పై ఈ అమ్మడు తెలుగులో సినిమాలు తగ్గిస్తుందా అని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. గతంలో చాలా మంది భామలు తెలుగు సినిమాల్లో నటించి ఆతర్వాత బాలీవుడ్ కు వెళ్లి.. తెలుగులో సినిమాలు తగ్గించేశారు. ఇప్పుడు రష్మిక కూడా తెలుగులో సినిమాలు తగ్గిస్తుందా అని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కానీ రష్మిక ఫ్యాన్స్ మాత్రం అలా కాదు అని అంటున్నారు.